# హెపటైటిస్ బి గురించి కొన్ని వాస్తవాలు

మీరు తెలుసుకోవాల్సినవన్నీ 2 లేదా అంతకంటే తక్కువ నిమిషాల్లో!

## హెపటైటిస్ బి అంటే ఏమిటి?

హెపటైటిస్ బి అనేది ప్రపంచంలో ఎక్కువగా కనిపించే కాలేయ సంబంధిత తీవ్రమైన సంక్రమణ. ఇది హెపటైటిస్ బి వైరస్ (HBV) వల్ల సోకుతుంది, ఈ వైరస్ కాలేయ కణాలపై దాడి చేస్తే సిర్రోసిస్ (కాలేయంపై మచ్చలు) రావచ్చు, కాలేయం పాడు కావచ్చు, కాలేయ క్యాన్సర్ కూడా రావచ్చు.

ఆరోగ్యవంతులైన పెద్దవాళ్లకు ఈ వ్యాధి సోకితే, చాలామందిలో వాళ్ల శరీరాలు ఈ రోగంతో పోరాడి, రక్తం నుండి ఈ వైరస్‌ను వెళ్లగొట్టగలుగుతాయి. ఇలా జరగడానికి దాదాపు 6 నెలలు పట్టవచ్చు, ఈ సమయంలో వాళ్ల నుండి ఇతరులకు రోగం సంక్రమించవచ్చు. దురదృష్టవశాత్తూ, చంటి పిల్లలకు, చిన్నారులకు HBV సోకినప్పుడు అది దీర్ఘకాలిక (జీవితకాలంపాటు ఉండే) వ్యాధిగా మారే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

దాదాపు 5-10 శాతం మంది పెద్దవాళ్లు, 30-50 శాతం మంది పిల్లలు, 90 శాతం మంది చంటిపిల్లలు ఈ వైరస్‌తో పోరాడలేకపోవడం వల్ల అది దీర్ఘకాలిక వ్యాధిగా మారుతుంది. దీర్ఘకాలిక వ్యాధి బారినపడినవాళ్లు (వారిలో రోగ లక్షణాలు లేకపోయినప్పటికీ) ఇతరులకు ఈ వైరస్‌ను వ్యాప్తిచేయగలరు మరియు వారి జీవితంలోని ఆ తర్వాతి కాలంలో వాళ్లకు కాలేయ వ్యాధి, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

శుభవార్త ఏమిటంటే, ఒక సురక్షితమైన, ప్రభావవంతమైన టీకాతో హెపటైటిస్ బి ఇన్‌ఫెక్షన్‌ను నివారించవచ్చు. దీర్ఘకాలిక హెపటైటిస్ బి వ్యాధి ఉన్నవాళ్ల కోసం ప్రభావవంతమైన చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయి.

## హెపటైటిస్ బి గణాంకాలు

**ప్రపంచంలో:**

- 5 మిలియన్ల మంది దీని బారిన పడనున్నారు
- ప్రపంచవ్యాప్తంగా 296 మిలియన్ల మంది దీర్ఘకాలిక హెపటైటిస్ బి బారినపడ్డారు
- ఏటా 820,000 మంది - 30 సెకన్లకు ఒక వ్యక్తి చొప్పున - హెపటైటిస్ బి వల్ల వచ్చే కాలేయ క్యాన్సర్ లాంటి రోగాల వల్ల చనిపోతున్నారు

**అమెరికాలో:**

- కనీసం 20,000 మంది కొత్త వారికి ఈ వ్యాధి సోకుతోంది
- దాదాపు 2.4 మిలియన్ల మంది అమెరికన్లు దీర్ఘకాలిక హెపటైటిస్ బి బారినపడ్డారు
- హెపటైటిస్ బి వల్ల వచ్చే కాలేయ క్యానర్ లాంటి రోగాల వల్ల వేలాది అమెరికన్లు చనిపోతున్నారు

## హెపటైటిస్ బి వ్యాధిని నివారించవచ్చా?

అవును! సురక్షితమైన, ప్రభావవంతమైన హెపటైటిస్ బి టీకా గురించి మీ వైద్యుణ్ణి అడిగి తెలుసుకొని మీరు, మీ ఆత్మీయులు జీవితకాలం రక్షణ పొందండి. శిశువులు, పిల్లలు, 59 ఏళ్ల వరకు వయసున్న పెద్దవాళ్లతో పాటు ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువున్న 60 ఏళ్లు పైబడిన పెద్దవాళ్లు అందరూ హెపటైటిస్ బి టీకా తీసుకోవాలని Centers for Disease Control and Prevention (CDC, వ్యాధి నియంత్రణ మరియు నివారణ కేంద్రం) సిఫారసు చేస్తోంది. అమెరికా వెలుపల, శిశువులు, పిల్లలు, 18 ఏళ్ల వరకు వయసున్న యువతీ యువకులు, వ్యాధి సోకే అవకాశం ఎక్కువున్న పెద్దవాళ్లు అందరూ ఆ టీకా తీసుకోవాలని World Health Organization (ప్రపంచ ఆరోగ్య సంస్థ) సిఫారసు చేస్తోంది. గుర్తుంచుకోండి, జీవితకాల రక్షణ కోసం కేవలం కొన్ని టీకాలు తీసుకుంటే చాలు!

Hepatitis B Foundation అనేది హెపటైటిస్ బి వ్యాధిని నయం చేసే చికిత్సలు కనుగొనడానికి, దాని బారినపడినవాళ్ల జీవిత నాణ్యతను పెంచడానికి అంకితమైన లాభాపేక్షలేని జాతీయ సంస్థగా ఉంటోంది.

HEPATITIS B FOUNDATION

www.hepb.org | 215-489-4900

## హెపటైటిస్ బి ఎలా సంక్రమిస్తుంది?

వ్యాధి సోకిన వారి రక్తం, శరీర ద్రవాల ద్వారా హెపటైటిస్ బి సంక్రమిస్తుంది. నేరుగా రక్తం కలవడం, అసురక్షిత లైంగిక సంపర్కం, చట్టవిరుద్ధమైన మాదకద్రవ్యాలు వాడడం ద్వారా ఇలా జరగవచ్చు, అలాగే వ్యాధి సోకిన తల్లి ద్వారా గర్భధారణ లేదా ప్రసవ సమయంలో ఆమె నవజాత శిశువుకు ఈ వ్యాధి సంక్రమించవచ్చు.

**హెపటైటిస్ బి వీటి ద్వారా వ్యాపించవచ్చు:**

- వ్యాధి కారక రక్తాన్ని నేరుగా తాకడం
- అసురక్షిత లైంగిక సంపర్కం
- మురికైన లేదా శుభ్రం చేయని సూదులు (IV మాదకద్రవ్యాల వాడకం, టాటూ/ కుట్టించుకునే సూదులు)
- వ్యాధి సంక్రమించిన వ్యక్తితో కలిసి ఒకే ఇంట్లో నివసించడం
- వ్యాధి సోకిన తల్లి నుండి గర్భధారణ లేదా ప్రసవ సమయంలో ఆమె నవజాత శిశువుకు సోకుతుంది
- వ్యాధి సోకిన వ్యక్తితో రేజర్లు, టూత్ బ్రష్షులు, నేయిల్ కట్టర్లు, చెవిపోగులు, ఆభరణాలు పంచుకోవడం
- వ్యాధి కలిగిన వ్యక్తి కొరకడం
- రోడ్డు పక్కన ఉండే దంతవైద్యులు, వైద్యులు, క్షురకులు శుభ్రంచేయని పరికరాలు ఉపయోగించడం

**హెపటైటిస్ బి వీటి ద్వారా వ్యాపించదు:**

- దగ్గులు లేదా పెదాలను ముద్దాడడం
- దగ్గడం లేదా తుమ్మడం
- ఆలింగనం చేసుకోవడం, చేతులు పట్టుకోవడం, కరచాలనం చేయడం లాంటి సర్వసాధారణ స్పర్శలు
- వ్యాధి సోకిన వ్యక్తి తయారు చేసిన ఆహారం తినడం లేదా వారితో కలిసి భోజనం చేయడం



## హెపటైటిస్ బి సోకే ప్రమాదం ఎవరికి ఎక్కువగా ఉంది?

- HBV సోకిన తల్లులకు పుట్టిన పిల్లలు
- దీర్ఘకాలికంగా ఈ వ్యాధితో బాధపడుతున్న వారితో సన్నిహితంగా నివసించేవాళ్లు
- HBV ఎక్కువగా వ్యాప్తిలో ఉన్న దేశం నుండి దత్తతు తీసుకున్న పిల్లలు
- ఆరు నెలల కాల వ్యవధిలో అసురక్షితమైన లైంగిక సంపర్కం చేసిన వాళ్లు లేదా ఒకరి కన్నా ఎక్కువ లైంగిక భాగస్వాములు ఉన్నవాళ్లు
- లైంగికంగా సంక్రమించే వ్యాధి(STD) ఉన్నట్లు నిర్ధారించబడినవాళ్లు
- పురుషులతో లైంగిక సంపర్కం పెట్టుకునే పురుషులు
- సూదులు, సిరంజిలు పంచుకునే వ్యక్తులు
- ఆరోగ్య సిబ్బంది మరియు అత్యవసర పరిస్థితుల్లో స్పందించేవాళ్లు
- మూత్రపిండాల డయాలసిస్ చేయించుకుంటున్నవాళ్లు
- కారాగారం లేదా ఆశ్రమాల లాంటి సంస్థల్లో జీవించేవాళ్లు లేదా పనిచేసేవాళ్లు

## హెపటైటిస్ బి గురించి అదనపు సమాచారం (ఇంగ్లీషులో)

- Hepatitis B Foundation: http://www.hepb.org
- CDC Division of Viral Hepatitis (వైరల్ హెపటైటిస్ విభాగం): https://www.cdc.gov/hepatitis/
- World Health Organization: http://www.who.int/mediacentre/factsheets/fs204/en/
- Immunization Action Coalition: http://www.immunize.org